



# వన్ నేషన్

RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

సంపుటి: 16 సంచిక: 304 ఎడిటర్: కె.యువరాజ్ శుక్రవారం 14-8-2026 పేజీలు: 4 వెల: రూ.3/-



వన్ నేషన్
దినపత్రికను
ఆదరిస్తున్న పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు
మా హార్థిక
శుభాకాంక్షలు







## కూకట్‌పల్లి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టండి: రేవంత్ రెడ్డి

**కూకట్‌పల్లి ప్రతినిధి, ఆగస్టు 13 (వన్‌నేషన్):** ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఆనాడు నేను పార్లమెంట్ సభ్యుడిగా పోటీ చేస్తే కూకట్ పల్లి ప్రజలు నన్ను ఆశీర్వదించి గల్లీ నుంచి ఢిల్లీకి పంపారన్నారు. ప్రతిపక్షంలో ఉండగా గత ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో మీరు ఆశించిన మేరకు అభివృద్ధి చేయలేకపోయానని గుర్తు చేసుకున్నారు. కానీ ఇప్పుడు కూకట్ పల్లిని అభివృద్ధి చేసుకునేందుకు అన్ని రకాల అధికారం ఉంది. మీకు ఎలాంటి అభివృద్ధి కావాలన్నా అడిగి చేయించుకోండి అని సలహా ఇచ్చారు.

కూకట్ పల్లి నియోజకవర్గాన్ని ప్రత్యేక దృష్టితో అభివృద్ధి చేయాలని శ్రీధర్ బాబును ఆదేశించారు. పదేళ్ల వారి పరిపాలన రెండేళ్ల మా పాలనను బేరీజు వేసుకోవాలన్నారు. తెలంగాణలో 3 కోట్ల 28 లక్షల మందికి సన్నబియ్యం అందిస్తున్నామని, ప్రతీ పేద కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వడమే కాకుండా, రూ.500 లకే గ్యాస్ సిలిండర్ కూడా అందిస్తున్నామన్నారు. ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని పెంచేలా ఇందిరమ్మ చీరలను

4లో

- ఇక అమరావతికి తిరుగు లేదు: సీఎం చంద్రబాబు - సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణంతో రాజధాని సాకారానికి శ్రీకారం

**అమరావతి, ఆగస్టు 13 (వన్‌నేషన్):** రాష్ట్రాభివృద్ధిలో, అమరావతి నిర్మాణంలో సీడ్ యాక్సెస్ రోడ్డు మొదటి మెట్టు అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఉండవల్లి వద్ద అమరావతిని విజయవాడ-మంగళగిరి-గుంటూరులతో అనుసంధానించే ప్రధాన రహదారి సీడ్ యాక్సెస్ రోడ్డు ఈ-3ని సీఎం ప్రారంభించారు. ఈ రహదారిని కలుపుతూ బకింగ్‌హామ్ కాలువపై నిర్మించిన స్టీల్ బ్రిడ్జిలను కూడా ఆయన ప్రారంభించారు. దీనికి సూచికగా ఉండవల్లి వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని మంత్రులు పి.నారాయణ, నాదెండ్ల మనోహర్‌లతో కలిసి ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో చంద్రబాబు మాట్లాడారు. స్వర్ణాంధ్ర విజన్‌కు లభించిన తొలి విజయంగా ఈ ఘట్టాన్ని అభివర్ణించారు. తెలుగుజాతి గర్వపడేలా ఉమ్మడి రాష్ట్రంలో సైబరాబాద్ నిర్మాణం చేపట్టామని, దీనికోసం అప్పట్లో 15 రోజులు అమెరికాలో గడిపానని గుర్తుచేశారు. తనపై నమ్మకంతో సింగపూర్... అమరావతి బృహత్ ప్రణాళికను ఉచితంగా ఇచ్చిందన్నారు. "గత పాలకులు ప్రజలతోపాటు సింగపూర్ ప్రతినిధులను కూడా వేధింపులకు గురిచేశారు. ప్రభుత్వ కాంప్లెక్స్ భవనాలు ప్రత్యేకంగా ఉండాలని ప్రముఖ ఆర్కిటెక్టులతో డిజైన్లు చేయిస్తే.. వాటిని గ్రాఫిక్స్ అంటూ ఎగతాళి చేశారు. ఆ గ్రాఫిక్స్ నిజమవుతుంటే ఎగతాళి చేసిన వాళ్లంతా తలలు దించుకునే పరిస్థితికి వచ్చారు" అని

4లో




**హైదరాబాద్, ఆగస్టు 13 (వన్‌నేషన్):** ప్రజా పంపిణీ వ్యవస్థ మరింత స్మార్ట్‌గా మారుతోంది. తెలంగాణ ఆవిర్భావం తర్వాత రేషన్ కార్డులను పంపిణీ చేస్తామంటూ ఊరిస్తూ వచ్చారు. 12 ఏళ్లకు పైగా జిరాక్స్ కాగితాలే లబ్ధిదారులకు రేషన్ కార్డులుగా ఉపయోగపడుతూ వచ్చాయి. జిరాక్స్ కాగితాలు చినిగిపోతూ ఇబ్బంది పడుతున్న లబ్ధిదారులు రేషన్ కార్డులు ఎప్పుడెప్పుడాని ఎదురుచూస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం పంద్రాగస్టు రోజు నుంచి సరికొత్త హంగులతో పీవీసీ స్మార్ట్ రేషన్ కార్డులను అందించడానికి శ్రీకారం చుట్టింది. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మండలాల్లో ఇప్పటికే ముద్రణ పూర్తి చేసుకున్న స్మార్ట్ రేషన్ కార్డులు సిద్ధంగా ఉంచారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజున లాంఛనంగా ప్రారంభించిన వెంటనే లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు పౌరసరఫరాల శాఖ అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. గతంలో దారిద్ర్య రేఖకు దిగువ ఉన్నవారికి తెలుపు రంగు కార్డులు, ఎగువనున్నవారికి గులాబీ రంగు కార్డులు ఉండేవి. గులాబీ రంగు కార్డుదారులకు బియ్యం మినహా ఇతర సరుకులు పంపిణీ చేసేవారు. రేషన్ దుకాణాల ద్వారా బియ్యం పంపిణీకి పరిమితం కావడంతో గత ప్రభుత్వం గులాబీ కార్డులను రద్దు చేసింది. ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత పారదర్శకంగా, ఆధునికంగా మార్చే దిశగా ఎలాంటి ట్యాంపరింగ్ చేయడానికి వీలులేని విధంగా ఏటీఎం, పాన్ కార్డు మాదిరిగా డిజిటలైజేషన్, స్మార్ట్ టెక్నాలజీ ఆధారితంగా పంపిణీ చేసే పీవీసీ కార్డు, చిప్, బార్ కోడ్, డిజిటల్ వెరిఫికేషన్ వంటి టెక్నాలజీతో స్మార్ట్ రేషన్ కార్డులు ముద్రించారు. దీనిని ద్వారా స్కాన్ చేయడంతో కార్డులో ఉన్న కుటుంబ సభ్యులకు పూర్తి సమాచారం వస్తుంది. ఆధునిక భద్రతా ఫీచర్లను పొందుపరచి స్మార్డ్ కార్డులు లబ్ధిదారులను ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం రోజు నుంచి లబ్ధిదారులకు చేరనున్నాయి.

## విజయవాడ-వారాణసీ విమాన సర్వీసు ప్రారంభం



**గన్నవరం, ఆగస్టు 13 (వన్‌నేషన్):** విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి వారాణసీకి విమాన సర్వీసు ప్రారంభమైంది. దీనిని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు గురువారం వర్చువల్‌గా ప్రారంభించారు. ఇండిగో సంస్థ వారంలో మూడు రోజులు ఈ సర్వీసును నడపనుంది. మంగళ, గురు, శనివారాల్లో వారాణసీ నుంచి విజయవాడ విమానాశ్రయానికి సాయంత్రం 5.30 గంటలకు చేరుకుని 6.10 గంటలకు తిరిగి వెళ్తుంది. తొలిరోజు ఈ విమానంలో 130మంది విజయవాడ నుంచి వారాణసీ, కోల్‌కతాకు వెళ్లారు. కాగా, మధ్యాహ్నం 2.10 గంటలకు విమానం కోల్‌కతాలో బయల్దేరి 3.55 గంటలకు వారాణసీ, సాయంత్రం 5.30 గంటలకు విజయవాడ చేరుకుంటుంది. సాయంత్రం 6.10 గంటలకు బయల్దేరి రాత్రి 8.15 గంటలకు వారాణసీ చేరుకుని, అక్కడి నుంచి కోల్‌కతాకు రాత్రి 10.15 గంటలకు వెళ్తుంది. విజయవాడ నుంచి దుబాయ్‌కి కూడా అంతర్జాతీయ సర్వీసులు ప్రారంభించాలని కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడును ఎంపీ వల్లభనేని బాలశౌరి కోరారు. కార్యక్రమంలో ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, ఎయిర్‌పోర్టు డైరెక్టర్ లక్ష్మీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.




# బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వట్టి ఉపేందర్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు

## ఎర్ర యాకన్న, అధ్యక్షులు,టిడబ్ల్యూజేఎఫ్



కూకట్‌పల్లి ప్రతినిధి, ఆగస్టు 13 (వన్‌నేషన్): కూకట్పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి కాలనీ రోడ్1 కేపీహెచ్బి కమ్యూనిటీ హాల్ లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వట్టి ఉపేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) కూకట్పల్లి అధ్యక్షులు ఎర్ర యాకయ్య హాజరై శాలువా, పూల బోకేతో ఘనంగా సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి టిడబ్ల్యూ జేఎఫ్ ప్రధాన కార్యదర్శి అంజిబాబు నాగుల (జనరల్ సెక్రటరీ), కార్యవర్గ సభ్యులు సుజాత, సభ్యులు వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వీసం నరేందర్ జన్మదిన వేడుకలు



రామన్నపేట ఆగస్టు 13 ((వన్ నేషన్) : యాదాద్రి భువనగిరి జిల్లా పంచాయతీ సెక్రటరీల సంఘం అధ్యక్షులు, ఇంద్రపాలనగరం పంచాయతీ కార్యదర్శి వీసం నరేందర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.రామన్నపేట మండల కేంద్రంలోని రహదారి బంగ్లాలో ఆత్మీయులు, స్నేహితుల సమక్షంలో నరేందర్ జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా వీసం నరేందర్ కేక్ కట్ చేసి తన జన్మదిన వేడుకలకు హాజరై శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఆత్మీయతకు వేదికగా మారిన వేడుకలు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వీసం నరేందర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండిన జీవితం గడపాలని ఆకాంక్షించారు. నరేందర్ మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో దొడ్డి స్వామి, నాగటి ఉపేందర్, పెరుమాండ్ల యాదగిరి, అప్పం సురేందర్, బాషమల్ల సంతోష్, కర్నె వినయ్, భూతం శ్రీకాంత్, బాధే అశోక్, బాదే,చంద్రశేఖర్, నాగటి నరేష్, తదితరులు పాల్గొని వీసం నరేందర్‌కు జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు.

# శ్రీ కోదండరాంనగర్ కాలనీలో ఘనంగా బోనాల ఉత్సవాలు



ఎల్బీ నగర్ ఆగస్టు 13 ((వన్ నేషన్) : గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని శ్రీ కోదండరాంనగర్ కాలనీలో ఈ నెల 16న బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు మాజీ కౌన్సిలర్ కందికంటి ప్రేమ్‌నాథ్ గౌడ్ తెలిపారు. బోనాల వేడుకలు 33వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. బోనాల మహోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించే అమ్మవారి ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమానికి మంత్రులు, పలువురు ప్రముఖులు హాజరుకానున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందడంతో పాటు బోనాల ఉత్సవాలను విజయవంతం చేయాలని కందికంటి ప్రేమ్‌నాథ్ గౌడ్ కోరారు.

# దినోత్సవంగా జరుపుకుంటారు ఫాదర్ ఆఫ్ లైబ్రరీ సైన్స్ ఇన్...



రంగారెడ్డి, ఆగస్టు 13 ((వన్ నేషన్) : ఇండియా డా.ఎస్.ఆర్. రంగనాథన్ గారిని స్మరిస్తూ ఈ రోజు రంగారెడ్డి జిల్లా కోర్టు న్యాయవాదుల సంఘం లైబ్రరీ దినోత్సవాన్ని జరుపుకుంటూ డా.రంగనాథన్ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. గతంలో న్యాయవాద సంఘంలో ఉన్న మాజీ లైబ్రరీ సెక్రటరీలను శాలువాలతో సన్మానించడం జరిగింది. రాష్ట్రంలోని స్థానిక సంస్థలు ఆస్తి పన్నుతో పాటు విధిగా లైబ్రరీ సెస్‌ను కూడా వసూలు చేస్తారు. కాని ప్రభుత్వం లైబ్రరీల ఏర్పాటుకు సముచిత స్థానం ఇవ్వడం లేదు. లైబ్రరీల ఏర్పాటుతో పాటు పరిపుష్టిగా పుస్తకాల అందుబాటులో ఉంచడం వల్ల, యువతీ, యువకులు, పిల్లలు, పెద్దలు తమ విరామ సమయాన్ని పుస్తక పఠనం వల్ల సెల్ ఫోన్ వినియోగ వ్యసనం నుండి బయటపడి బాగుపడతారు. విదేశాలతో పోలిస్తే మన దేశ లైబ్రరీ వ్యవస్థ అభివృద్ధిలో చాలా వెనకబడ్డాయనేది వాస్తవం. ప్రభుత్వం ఆ దిశగా ఆలోచించి స్పందించవలసిన అవసరం ఎంతైనా ఉంది. దీనివల్ల మంచి బాద్యాతాయుతమైన వాతావరణం సమాజంలో ఏర్పడుతుంది. ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు

# అవయవదానం కొత్త జీవితాన్ని ప్రసాదించే గొప్ప కార్యం: డాక్టర్ శ్రీ భూషణ్ రాజు

**ప్రపంచ అవయవ దాన దినోత్సవ సందర్భంగా 'వార్త' - మీడియా కార్యశాలను నిర్వహించిన పీఐబీ హైదరాబాద్**




హైదరాబాద్, ఆగస్టు 13 (వన్‌నేషన్): ప్రపంచ అవయవ దాన దినోత్సవం సందర్భంగా, హైదరాబాద్ కవాడిగూడలోని సిజీవో టవర్స్ వేదికగా 'అవయవ దానం: అపోహలు - వాస్తవాలు' అంశంపై 'వార్త' పేరుతో మీడియా కార్యశాలను ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో నిర్వహించింది. నిజామ్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ నెఫ్రాలజీ విభాగం ప్రొఫెసర్, అధిపతి... ఎస్‌వోటీటీవో (జీవన్‌దాన్) విభాగ అధిపతి డాక్టర్ శ్రీ భూషణ్ రాజు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

పీఐబీ, హైదరాబాద్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ మానస్ కృష్ణకాంత్ (ఐఐఎస్) ప్రారంభోపన్యాసం చేశారు. ఆయన మాట్లాడుతూ "దేశంలో అవయవ మార్పిడికి ఉన్న డిమాండ్, దాతల ద్వారా అందుబాటులో ఉన్న అవయవాల మధ్య గణనీయ వ్యత్యాసం ఉంది. అవయవ దానాన్ని, మార్పిడి ప్రక్రియలను సమన్వయం చేయడంలోనూ, ఈ కార్యక్రమాన్ని ప్రోత్సహించడంలోనూ ఎన్‌వోటీటీవో, ఎస్‌వోటీటీవోలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. 'వార్త' వంటి మీడియా కార్యశాలల ద్వారా... అవయవ దానంపై ఉన్న అపోహలను తొలగించడంతో పాటు, ఈ అపోహలకు-వాస్తవిక వైద్యపరమైన అంశాలకు మధ్య వ్యత్యాసాన్ని వివరించే సమాచారాత్మక సదస్సులను మేం నిర్వహిస్తున్నాం" అన్నారు.

నిజామ్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ నెఫ్రాలజీ ప్రొఫెసర్, విభాగాధిపతి డాక్టర్ శ్రీ భూషణ్ రాజు ప్రసంగిస్తూ... "మరణించిన వ్యక్తి మరొక వ్యక్తికి జీవితాన్ని అందించగల ఒక ఉదాత్తమైన చర్యగా అవయవ దానాన్ని మనమంతా... ఈ ప్రపంచ అవయవ దాన దినోత్సవ సందర్భంగా గుర్తించాలి. అవయవ మార్పిడిలో వైద్య శాస్త్రం అద్భుతమైన పురోగతి సాధించినప్పటికీ, మానవ అవయవాలను పూర్తిగా తిరిగి సృష్టించడం ఇంకా సాధ్యం కాలేదు. అందుకే దాతలు, వారి కుటుంబాల ఉదారత ఎంతో అమూల్యమైనది" అన్నారు.

అవయవ మార్పిడిలో ఉండే సంక్లిష్టతలను వివరిస్తూ... మార్పిడి చేసిన అవయవాన్ని మానవ రోగనిరోధక వ్యవస్థ సహజంగానే ఒక అన్య పదార్థంగా గుర్తించి, దానిని తిరస్కరించడానికి ప్రయత్నిస్తుందని ఆయన పేర్కొన్నారు. వైద్య రంగంలో వచ్చిన పురోగతి వల్ల ఈ రోగనిరోధక ప్రతిస్పందనను నియంత్రించడం, అవయవ మార్పిడి ఫలితాలను మెరుగుపరచడం సాధ్యమైంది. ఈ తిరస్కరణను నివారించడం, గ్రహీతను ఇన్ఫెక్షన్ల నుంచి రక్షించడం మధ్య ఒక సున్నితమైన సమతుల్యతను కాపాడుకోవడం ఇప్పటికీ ఒక ముఖ్యమైన సవాలుగానే ఉంది' అని డాక్టర్ శ్రీ భూషణ్ రాజు తెలిపారు. "అవయవ మార్పిడి విజయం అంతిమంగా అవయవాల లభ్యతపైనే ఆధారపడి ఉంటుంది. వైద్య శాస్త్రం అధునాతన మార్పిడి విధానాలు, ఔషధాలను అభివృద్ధి చేసినప్పటికీ... అవయవాలను కర్మాగారాల్లో తయారు చేయడం సాధ్యం కాలేదు. అందువల్ల, అవయవ మార్పిడి కోసం ఎదురుచూస్తున్న రోగులకు కొత్త జీవితాన్ని పొందేందుకు అవయవ దానం అత్యంత కీలకం" అని ఆయన తెలిపారు.

ఎన్‌వోటీటీవో, ఎస్‌వోటీటీవోలతో కలిసి మానవ అవయవాలు, కణజాలాల మార్పిడి చట్టం (టీహెచ్‌వోటీఏ) ... దేశంలో అవయవ దానం, మార్పిడిల నియంత్రణ, బలోపేతం కోసం ఒక ముఖ్యమైన విధాన ప్రణాళికను అందిస్తోందని ఆయన స్పష్టం చేశారు. జాతీయ కార్యక్రమాలు, అవగాహన ప్రచారాలు, పారదర్శక అవయవ కేటాయింపు వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా అవయవ దానాన్ని ప్రోత్సహించడానికి భారత ప్రభుత్వం తీసుకున్న చర్యలతో సహా దాని పాత్రనూ డాక్టర్ శ్రీ భూషణ్ రాజు ప్రముఖంగా ప్రస్తావించారు. అవయవ దానాన్ని ప్రోత్సహించడం, మార్పిడిని సులభతరం చేయడం, అంతిమంగా అవయవ వైఫల్యంతో బాధపడుతున్న రోగులకు పునర్జన్మను అందించడం ఈ ప్రయత్నాల లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

అవయవ దానానికి సుముఖంగా ఉన్నప్పటికీ, వారి కుటుంబ సభ్యుల అవయవాలు వైద్యపరంగా సరిపోలని రోగుల విషయంలో స్వాప్-(ట్రాన్స్‌ప్లాంటేషన్ ఒక కీలకమైన ఎంపిక అవుతుందని డాక్టర్ భూషణ్ రాజు స్పష్టం చేశారు. ఇటువంటి సందర్భాల్లో తగిన చట్టపరమైన, వైద్యపరమైన నిబంధనలకు అనుగుణంగా పరస్పరం సరిపోలే దాత-గ్రహీత జంటలను కలపవచ్చని ఆయన వివరించారు. గతంలో అవయవ దానాన్ని ప్రధానంగా వైద్యపరమైన లేదా శాస్త్రీయ అంశంగానే పరిగణించేవారని... ఇది క్రమంగా ఆర్థిక, కుటుంబపరమైన అంశాలతో కూడిన సామాజిక అంశంగా మారుతూ, ప్రస్తుతం డిమాండ్-సరఫరాల మధ్య అంతరానికి కారణమవుతోందని ఆయన పేర్కొన్నారు. ఈ అంతరాన్ని పూడ్చడానికి, అవయవ దానాన్ని బహిరంగ చర్చల్లోకి తీసుకురావాలన్నారు. మరింత అవగాహనను, సమ్మతిని కల్పించడానికి కుటుంబాలు, సమాజాల మధ్య చర్చలను ప్రోత్సహించాలని డాక్టర్ భూషణ్ రాజు సూచించారు. అపోహలు, తప్పుడు అభిప్రాయాలను తొలగించి, అవయవ దానంపై అవగాహన కల్పించడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. అవయవ దానంపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలని, విజ్ఞానవంతమైన చర్చలు విస్తృతంగా నిర్వహించాలని ఈ సమావేశం పిలుపునిచ్చింది. ఈ కార్యశాలలో పాల్గొన్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, అవయవ దానానికి సంబంధించిన వివిధ అంశాలపై సంభాషించారు.

నేపథ్యం:

దేశంలో అవయవ దానం, మార్పిడి కార్యక్రమాన్ని బలోపేతం చేయడానికి భారత ప్రభుత్వం వివిధ కార్యక్రమాలను చేపట్టింది. భారత అవయవ దాన దినోత్సవమైన 16వ తేదీన... స్వచ్ఛంద కుటుంబ చర్చలు, ప్రతిజ్ఞలను ప్రోత్సహించడానికి "జుగ్ జుగ్ జియో (అంగ్‌దాన్ కరో, జుగ్ జుగ్ జియో)" ఉద్యమాన్ని నేషనల్ ఆర్గాన్ అండ్ టిష్యూ ట్రాన్స్‌ప్లాంట్ ఆర్గనైజేషన్ (ఎన్‌వోటీటీవో) ప్రారంభించింది. ప్రజల్లో మరింత అవగాహన కల్పించడం, అవయవ దానాన్ని ప్రోత్సహించడం, దేశవ్యాప్తంగా అవయవ మార్పిడి వ్యవస్థను బలోపేతం చేయడం ఈ ప్రయత్నాల ముఖ్యోద్దేశం. అవయవ దానానికి సంబంధించిన సమాచారం, సహాయం కోసం 1800-11-477 నంబరుతో 24x7 టోల్-ఫ్రీ హెల్ప్‌లైన్ అందుబాటులో ఉంది.

# ప్రముఖ సామజిక వేత్త నారాయణ స్వామి కన్నుమూత



**హైదరాబాద్, ఆగస్టు 13 (వన్‌నేషన్):** సీనియర్ జర్నలిస్ట్ అమేజింగ్ తెలంగాణా దినపత్రిక ఎడిటర్ పొడిశెట్టి రమేష్ కుమార్ తండ్రి గారు ప్రముఖ సామజిక వేత్త పొడిశెట్టి నారాయణ స్వామి శుక్రవారం తుదిశ్వాస విడిచారు. అమెరికా లో ప్రసిద్ధి అంకాలజీ డాక్టర్ డాక్టర్ కత్తుల సతీష్ నారాయణ స్వామి కుటుంబాన్ని పరామర్శించారు. నారాయణ స్వామి చిత్ర పటానికి నివాళి అర్పించారు.అనంతరం నారాయణ స్వామి తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. డాక్టర్ సతీష్ ఇంటర్ మీడియట్ వరకు ములుగు లోనే చదువుకున్నానని అయన అన్నారు. తన తండ్రి కత్తుల వెంకటయ్య కు నారాయణ స్వామి మంచి మిత్రుడు అని అయన కొనియాడారు. నారాయణ స్వామి మొదటినించి తన జీవితం ఒక క్రమశిక్షణ తో కూడుకున్నదని అయన పేర్కొన్నారు. అంతే కాకుండా చిన్ననాటి నుండే పిల్లలు క్రమశిక్షణ పొదుపు అవగాహన పెంచే వారాని. సుధాకర్ చిన్న పిల్లల పొదుపు పథకం పేరుతో ఒక పథకాన్ని ప్రారంభించడం జరిగింది. ఇందులో పిల్లలు వారి వద్ద ఉన్న ఒకరుపాయి రెండు రూపాయలు ఉంటే తన వద్దకు వచ్చి ఇచ్చి ఒక కార్డు లో ఎంట్రీ చేపించు కునే వారమని.



కార్యక్రమం ములుగు కాంగ్రెస్ అధికార ప్రతినిధి చింతనిప్పుల బిక్షపతి మాట్లాడుతూ నారాయణ స్వామి నిరాడశీబర జీవితం గడుపుతూ తనకు చేతనైనా రీతిలో సమాజానికి సేవ చేయడం ద్వారా స్థానిక ప్రజల మనస్సులో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు అని అన్నారు. డాక్టర్ సతీష్

అమెరికన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజీషియాన్స్ అఫ్ ఇండియన్ ఆరిజన్ ఎఎపిపి అధ్యక్షులు గా చాలా సంవత్సరాలు పనిచేశారు. గత నెలలో డా సతీష్ కు అంతర్జాతీయం గా గుర్తింపు పొందిన హేమాటలాజి, అంకలాజిస్ట్, విద్యావేత్త మరియు ఆరోగ్య రంగ నాయకులు సతీష్ గారు అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ఎ టి ఎ )వార్షిక సదస్సు లో ఎక్షలెన్స్ ఇన్ మెడిసిన్ అవార్డు ఎందుకున్నారు.

# వ్యాపార బీమా: కీలక వ్యక్తుల రక్షణతో సంస్థ కొనసాగింపుకు భరోసా

**హైదరాబాద్, ఆగస్టు 13 (వన్‌నేషన్):** ఏ కంపెనీ విజయమైనా కేవలం యంత్రాలు, భవనాలు, నగదు నిల్వలపైనే ఆధారపడదు. వ్యాపారాన్ని ముందుకు నడిపించే వ్యవస్థాపకులు, డైరెక్టర్లు, సీనియర్ మేనేజర్లు, ప్రత్యేక నైపుణ్యం కలిగిన ఉద్యోగులే సంస్థకు కీలక ఆస్తులు. ఇలాంటి కీలక వ్యక్తి అకాల మరణం లేదా అనుకోని వైదొలగడం సంస్థపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. ఆదాయ నష్టం, కార్యకలాపాల్లో అంతరాయం, కస్టమర్లు మరియు రుణదాతల విశ్వాసం దెబ్బతినడం వంటి సమస్యలు తలెత్తవచ్చు. ఈ రిస్క్‌ను తగ్గించేందుకు వ్యాపార బీమా ఒక ముఖ్యమైన ఆర్థిక సాధనంగా ఉపయోగపడుతుంది. ఇందులో ప్రధానంగా ఎంప్లాయర్--ఎంప్లాయీ ఇన్సూరెన్స్ స్కీమ్ మరియు కీమ్యాన్ ఇన్సూరెన్స్ పాలసీ వంటి నిర్మాణాలను సంస్థలు తమ అవసరాలకు అనుగుణంగా పరిగణించవచ్చు.



A. Prabhakar
Principal Officer,
Saadhikar Insurance Consulting IMF
Private Limited, Hyderabad.

ప్రధానంగా కీలక ఉద్యోగుల నిలుపుదల, సంక్షేమం మరియు దీర్ఘకాలిక ఆర్థిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఉపయోగించబడుతుంది. యజమాని ఉద్యోగి లేదా డైరెక్టర్ పేరిట పాలసీ తీసుకుని ప్రీమియం చెల్లించవచ్చు. పాలసీ నిబంధనలు, యాజమాన్య నిర్మాణం మరియు వర్తించే చట్టపరమైన నిబంధనల ప్రకారం తదుపరి దశలో పాలసీని ఉద్యోగికి బదిలీ చేసే అవకాశం ఉండవచ్చు.

అయితే ప్రీమియంను వ్యాపార వ్యయంగా పరిగణించే విధానం, అలాగే మెచ్యూరిటీ లేదా మరణ ప్రయోజనాలపై పన్ను ప్రభావం, పాలసీ యాజమాన్యం, బదిలీ స్థితి మరియు వర్తించే ఆదాయ పన్ను నిబంధనలపై ఆధారపడి ఉంటుంది. అందువల్ల ప్రతి కేసును విడిగా పరిశీలించడం అవసరం.

కీమ్యాన్ ఇన్సూరెన్స్ అనేది సంస్థకు కీలకమైన వ్యక్తి మరణం వల్ల కలిగే ఆర్థిక నష్టాన్ని తగ్గించేందుకు తీసుకునే పాలసీ. ఇందులో కంపెనీయే పాలసీదారుగా, ప్రీమియం చెల్లింపుదారుగా మరియు లబ్ధిదారుగా ఉంటుంది.

కీలక వ్యక్తి మరణిస్తే, బీమా క్లెయిమ్ ద్వారా లభించే మొత్తం సంస్థకు వర్కింగ్ క్యాపిటల్‌గా ఉపయోగపడు తుంది. దీని ద్వారా కొత్త వ్యక్తిని నియమించడం, శిక్షణ ఇవ్వడం, వ్యాపార బాధ్యతలు నిర్వహించడం మరియు వ్యాపార స్థిరత్వాన్ని కొనసాగించడం సాధ్యమవుతుంది.

బీమా సంస్థలు పాలసీ జారీ సమయంలో సంస్థ ఆర్థిక స్థితి, గత సంవత్సరాల ఆర్థిక ఫలితాలు, కీలక వ్యక్తి పాత్ర, ఆదాయానికి ఆయన/ఆమె అందించే సహకారం తదితర అంశాలను పరిశీలించవచ్చు.

వ్యాపార బీమాను కేవలం మరణ రిస్క్ కవర్‌గా కాకుండా వారసత్వ ప్రణాళిక, కీలక ఉద్యోగుల నిలుపుదల, వ్యాపార కొనసాగింపు, అత్యవసర నిధుల ఏర్పాటు మరియు సమగ్ర ఆర్థిక ప్రణాళికలో భాగంగా పరిగణించాలని నిపుణులు సూచిస్తున్నారు.

పాలసీ తీసుకునే సమయంలో బోర్డు తీర్మానాలు, కీలక వ్యక్తి బాధ్యతలు, వేతన వివరాలు, సంస్థ లాభనష్టాల పత్రాలు మరియు బీమా అవసరాన్ని సమర్థించే ఇతర వ్యాపార పత్రాలను సక్రమంగా నిర్వహించడం ముఖ్యం.

ఎ. ప్రభాకర్, ప్రిన్సిపల్ ఆఫీసర్, సాధికార్ ఇన్సూరెన్స్ కన్సల్టింగ్ ఐఎమ్ఎఫ్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్, మాట్లాడుతూ, “కీలక వ్యక్తిపై ఆధారపడే వ్యాపారాల్లో ఆ వ్యక్తికి ఏదైనా అనుకోని పరిణామం ఎదురైతే ఏర్పడే ఆర్థిక ప్రభావాన్ని ముందుగానే అంచనా వేసి తగిన రక్షణ కల్పించడం సంస్థ కొనసాగింపుకు కీలకం. పాలసీ ఎంపికలో కేవలం పన్ను ప్రయోజనాలకే కాకుండా, సంస్థకు కలిగే వాస్తవ ఆర్థిక నష్టాన్ని పరిగణనలోకి తీసుకోవాలి” అని అన్నారు. పాలసీ యాజమాన్యం, బదిలీ, ప్రీమియం చెల్లింపు, క్లెయిమ్ మరియు చెల్లింపు స్వభావాన్ని బట్టి పన్ను నిబంధనలు మారే అవకాశం ఉన్నందున, పాలసీ కొనుగోలు లేదా బదిలీకి ముందు చార్టర్డ్ అకౌంటెంట్ మరియు లైసెన్స్ కలిగిన బీమా నిపుణుడి సలహా తీసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

మరింత సమాచారానికి దయచేసి సంప్రదించండి : 9959154371 / 9963980259

# నాదర్‌గుల్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమం



**హైదరాబాద్, ఆగస్టు 13 (వన్‌నేషన్):** మహేశ్వరం నియోజకవర్గం నాదర్‌గుల్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్, నాదర్‌గుల్ డివిజన్ పొలిటికల్ కోఆర్డినేటర్ అంకంగారి వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పార్టీ బలోపేతానికి, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రజజ లీగల్ సెల్ కోఆర్డినేటర్ బొంగులూరి వెంకటేష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పుట్టగల్ల జగన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రి శశాంక్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, బాలాపూర్ మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జనార్ధన్, బంగారి మణికంఠ, కుమార్ యాదవ్, బుట్టి శివ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు యువతను పార్టీ కార్యక్రమాల్లో మరింత భాగస్వామ్యం చేసేలా కృషి చేస్తామని నాయకులు తెలిపారు.

# వీరనారి చాకలి ఐలమ్మ విశ్వవిద్యాలయానికి రిజిస్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ గడ్డం మల్లేశం కు శుభాకాంక్షలు తెలిపిన విశ్వవిద్యాలయాలు దివ్యాంగుల ఫోరం



**హైదరాబాద్, ఆగస్టు 13 (వన్‌నేషన్):** చాకలి ఐలమ్మ విశ్వవిద్యాలయానికి రిజిస్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ జి మల్లేశం సారును ఘనంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్ అశోక్ అనంతరం భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన పిడబ్ల్యూ 2016 దివ్యాంగుల చట్టం విశ్వవిద్యాలయాలలో దివ్యాంగుల హక్కుల చట్టం అమలు చేయాలని కోరారు 2016 చట్టంపై విశ్వవిద్యాలయంలో సెమినార్ ఏర్పాటు చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. దీనికి రిజిస్టర్ గారు సానుకూలంగా స్పందించి సెమినార్కు సమయం కేటాయిస్తామని దివ్యాంగుల హక్కుల చట్టం అమలు చేస్తామని డాక్టర్ అశోక్ హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో దివ్యాంగుల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మారవేణి చంద్రశేఖర్ యాదవ్ విశ్వవిద్యాలయాల దివ్యాంగుల మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు దొరపల్లి దానమ్మ. విశ్వవిద్యాలయాల రాష్ట్ర మెంబర్ గుండె శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయుష్ వైద్యులకు సమాన గౌరవ వేతనం ఇవ్వాలి టిడిపి నేత వెంజర్ల కిషోర్ బాబు



**కూకట్పల్లి ప్రతినిధి, ఆగస్టు 13 (వన్ నేషన్):** తెలంగాణ రాష్ట్రం లో సేవలందిస్తున్న ఆయుష్ వైద్యులు / శస్త్ర వైద్యులు తమ గౌరవ వేతనం నిబంధనల ప్రకారం పెంచాలని ఇందిరాపార్క్ , ధర్నాచౌక్ వద్ద చేస్తున్న నిరసన కార్యక్రమంలో పాల్గొని సంఘీభావం ప్రకటించడం జరిగింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అల్లోపతీ మరియు ఆయుష్ వైద్యులకు / శస్త్ర వైద్యులకు ఒకే విధంగా గౌరవ వేతనం ఉండేదని, కానీ పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో పాలకులు అన్యాయం చేస్తూ...



పక్షపాతం వహిస్తున్నారని ఆయుష్ వైద్యులు తమ నిర్వేదాన్ని వెలిబుచ్చారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి, (NIMA) తెలంగాణ రాష్ట్ర సలహాదారు ప్రో.తిరునగరి జ్యోత్స్న యువ వైద్యులకు మద్దతుగా 10వ రోజైన నేడు ఒకరోజు నిరాహార దీక్ష చేపట్టి ఆయుష్ వైద్యులకు న్యాయం జరిగేవరకు అండగా ఉంటామని నిరసన లో పాల్గొన్న వందలాదిమంది యువ వైద్యులకు భరోసా ఇచ్చి సంఘీభావం తెలిపారు. మరోప్రక్క విభజిత ఆంధ్రప్రదేశ్ లో నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని తెలుగుదేశం ప్రభుత్వం ఆర్థిక లోటులో ఉన్నా, అల్లోపతీ, ఆయుష్ వైద్యులకు / శస్త్ర వైద్యులకు ఒకే విధంగా గౌరవ వేతనం(సుమారు రూ. 70వేలు) ఇస్తున్నారని, ఇక్కడ మన ధనిక తెలంగాణ లో మాత్రం గత బిఆర్ఎస్ పాలనలో మరియు నేటి కాంగ్రెస్ పాలనలోనూ సగానికి సగం మాత్రమే ఇస్తున్నారని, ఇది ఏమాత్రం సమంజసం కాదు కాబట్టి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణం స్పందించి యువ ఆయుష్ వైద్యులకు న్యాయం చేయాలని తెలుగుదేశం పార్టీ తరుపున రాష్ట్ర నాయకుడు వేజండ్ల కిషోర్ బాబు విజ్ఞప్తి చేయడం జరిగింది. తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి, తెలంగాణ రాష్ట్ర సలహాదారు ప్రో.తిరునగరి జ్యోత్స్న ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ తరపున మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు టిజికే మూర్తి, తెలుగు యువత నాయకుడు సాయి నాగార్జున, టిఎన్ఎస్ఎఫ్ నాయకుడు రామోజు శివకుమార్, పలువురు తెలుగుదేశం అభిమానులతో కలిసి వేజండ్ల కిషోర్ బాబు పాల్గొనడం జరిగింది.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కూకట్పల్లికి అభివృద్ధి జోరు : బండి రమేష్



**కూకట్‌పల్లి ప్రతినిధి, ఆగస్టు 13 (వన్‌నేషన్):** ఇందిరమ్మ టవర్స్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కె.పి.హెచ్.బి ప్రజయ్ అపార్ట్మెంట్స్ రోడ్, గోకుల్ ప్లాట్స్ వద్ద ఇందిరమ్మ టవర్స్ శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే గాంధీ, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్, మేడ్చల్ మల్కాజ్గిరి అధ్యక్షులు వజ్రేష్ యాదవ్,టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, పేదలు, మధ్యతరగతి ప్రజలకు సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో అర్హులైన ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. హైదరాబాద్ నగరంలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, నాణ్యమైన జీవన ప్రమాణాలు అందించేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందని చెప్పారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణలో గృహ నిర్మాణ రంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ఇందిరమ్మ టవర్స్ వంటి నిర్మాణాల ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు మెరుగైన నివాస సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు.

బండి రమేష్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కూకట్‌పల్లి నియోజకవర్గం అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతోందని అన్నారు. ఇందిరమ్మ టవర్స్ శంకుస్థాపన కూకట్‌పల్లి ప్రజలకు ఎంతో సంతోషకరమైన విషయమని తెలిపారు. పేదలు, మధ్యతరగతి కుటుంబాలకు మెరుగైన గృహ వసతి కల్పించడంతో పాటు నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని చెప్పారు.

కూకట్‌పల్లి నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్న సహకారానికి బండి రమేష్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా కూకట్‌పల్లిని మరింత అభివృద్ధి చెందిన నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు,డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హై కోర్టు ఆదేశాలతో పార్కును కాపాడిన హైడ్రా

## చందానగర్ అర్జున్‌రెడ్డికాలనీ నివాసితుల హర్షం

**శేరిలింగంపల్లి ప్రతినిధి, ఆగస్టు 13 (వన్ నేషన్):** రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం చందానగర్‌లోని అర్జున్ రెడ్డి కాలనీలో పార్కును హైడ్రా గురువారం కాపాడింది. చందానగర్ సర్వే నంబరు 123లో 3.24 ఎకరాల పరిధిలో 41 ప్లాట్లతో 1995లో హుడా అనుమతి పొందిన లే ఔట్ వేయగా.. ఇందులో 400ల గజాల స్థలాన్ని పార్కు కోసం కేటాయించారు. ఈ పార్కును కబ్జా చేసే ప్రయత్నాలను ఎప్పటికప్పుడు అక్కడి నివాసితులు అడ్డుకున్నారు. పార్కు స్థలం తమదిగా చెబుతూ ఆక్రమించేందుకు ప్రయత్నించిన వారిపై అర్జున్‌రెడ్డి కాలనీవాసులు గతంలో హై కోర్టును కూడా ఆశ్రయించారు. పార్కు స్థలంతో పాటు.. అంతర్గత రహదారులను కాపాడాలని జీహెచ్ ఎంసీకి సూచిస్తూ 2022లో హైకోర్టు తీర్పునిచ్చింది. అయితే చుట్టూ ప్రహరీ నిర్మించడంలో జాప్యం జరగగా.. ఆక్రమణదారులు పలుమార్లు జేసీబీలతో చదును చేయడం.. స్థానికులు అడ్డుకోవడం జరుగుతూ వచ్చింది. ఈ విషయాలన్నిటినీ పొందుపరుస్తూ హైడ్రా ప్రజావాణిలో అర్జున్‌రెడ్డి కాలనీవాసులు ఫిర్యాదు చేయగా.. గురువారం పార్కుస్థలం చుట్టూ హైడ్రా ఫెన్సింగ్ వేసింది. పార్కు స్థలంగా పేర్కొంటూ హైడ్రా బోర్డులను ఏర్పాటు చేసింది. దీంతో కాలనీ నివాసితులు హర్షం వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా తాము చేసిన పోరాటానికి హైడ్రాతో శుభం కార్డు పడిందని.. పార్కును కాపాడుకున్నామని కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు.



హైదరాబాద్, ఆగస్టు 13 (వన్‌నేషన్): సికింద్రాబాద్ ప్యారడైజ్ వద్ద జాతీయ జెండాలముకుంట ఎన్న ఒక వృద్ధురాలి వద్ద జాతీయ జెండా ని కొని మానవత్వాన్ని చాటుతున్న ద్విచక్ర వాహనదారుడు

# కేపీహెచ్‌బీలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన కార్యక్రమం: రేవంత్ రెడ్డి



**కూకట్‌పల్లి ప్రతినిధి, ఆగస్టు 13 (వన్‌నేషన్):** గురువారం కూకట్‌పల్లి కేపీహెచ్‌బీలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమం అనంతరం కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బి-బ్లాక్ అధ్యక్షులు తూము వేణు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి మూసాపేట, కూకట్‌పల్లి ప్రాంతాల్లోని పలు కీలక ప్రజా సమస్యలను వివరించారు. ముఖ్యంగా రంగధాముని చెరువు వెనుక ప్రభుత్వం గుర్తించిన సుమారు 45 ఎకరాల భూమి మాత్రమే కాదని, వాస్తవానికి అక్కడ దాదాపు 150 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని సంబంధిత ఆధారాలు, పత్రాలతో సహా తూము వేణు ముఖ్యమంత్రి కి వివరించారు. ఈ విస్తారమైన ప్రభుత్వ భూమిని ప్రజా అవసరాలు, పర్యావరణ పరిరక్షణ, ప్రాంత అభివృద్ధికి ఉపయోగపడేలా ప్రభుత్వం పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే మూసాపేట చౌరస్తా నుంచి ఆంజనేయ నగర్ చౌరస్తా వరకు 100 అడుగుల రోడ్డు విస్తరణ చేపట్టాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఈ రహదారి విస్తరణతో ట్రాఫిక్ సమస్యలు తగ్గి, ప్రజల రాకపోకలు మరింత సులభతరం అవుతాయని తెలిపారు. అదేవిధంగా మూసాపేట గ్రామంలోని హెచ్‌పీ రోడ్ భూములకు సంబంధించిన 22-A సమస్యను కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. 22-A పరిధిలో ఉన్న భూముల విషయంలో అర్హత కలిగిన, చట్టబద్ధమైన హక్కుదారులకు న్యాయం జరిగేలా సంబంధిత అధికారులతో పరిశీలన చేయించి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. కూకట్‌పల్లి, మూసాపేట ప్రాంతాల సమగ్ర అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని తూము వేణు ముఖ్యమంత్రి ని కోరారు.

# కూకట్‌పల్లి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టండి: రేవంత్ రెడ్డి

(1వ పేజీ తరువాయి)

సారెగా అందించి, ఆర్టీసీలో ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాం అన్నారు. స్వయం సహాయక సంఘాలకు రూ.65 వేల కోట్లు బ్యాంకు లింకేజీ రుణాలు అందించాం అన్నారు. ఆడ బిడ్డలను బస్సులకు యజమానులను చేశామని అంతే కాకుండా పెట్రోల్ బంకులు, సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించి ఆర్థిక చేయూత అందించామన్నారు. స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులను విక్రయించుకునేందుకు శిల్పారామంలో స్టాళ్లను ఏర్పాటు చేయించామన్నారు. ఒకవైపు గత ప్రభుత్వం చేసిన అప్పులను చెల్లించుకుంటూనే.. మరోవైపు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. పట్టణంలో పేదలకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలని మా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ కు శ్రీకారం చుట్టిందన్నారు. మొదటి విడతలో లక్ష ఇండ్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. మీ సొంతింటి కలను నిజం చేసేందుకు మీ సోదరుడిగా మీకు అండగా ఉంటానన్నారు. 22 ఏ విషయంలో మీ సొంత భూములు కోల్పోకుండా చూసే బాధ్యత మాది. ఈ విషయంలో మీకు ఆందోళన అవసరం లేదు. పదేళ్ల వారి పాలను.. రెండేళ్ల మీ తమ్ముడి పాలనను బేరీజు వేసుకోండి. నాకు వయసు ఉంది... ఓపిక ఉంది.. మీకు మంచి చేయాలన్న సంకల్పం ఉంది. తెలంగాణను విధ్వంసం నుంచి వికాసం వైపు తీసుకెళుతున్నాం. కొంతమంది దుర్మార్గులు రాష్ట్రంలో కరువు రావాలని క్షుద్ర పూజలు చేశారు. అయినా దేవుడు మన వైపు ఉన్నాడు.. వర్షాలు కురిపించాడు. మంచి మనసుతో అభివృద్ధి చేయాలన్న మా సంకల్పానికి దేవుడి ఆశీర్వాదం ఉంది. కుటిల బుద్ధితో క్షుద్ర పూజలు చేసే వారికి అది తిరిగి వారినే అష్ట దిగ్బంధనం చేస్తుంది. మీరు అండగా ఉండండి.. అభివృద్ధి చేసి చూపిస్తా.

# రాజధానికి తొలి మెట్టు!

(1వ పేజీ తరువాయి)

అన్నారు. రాజధాని కోసం 40 వేల ఎకరాలు కావాలన్న వ్యక్తి (జగన్‌ను ఉద్దేశించి).. తర్వాత 3రాజధానులంటూ మాట మార్చేశారని మండిపడ్డారు. “మూడు ముక్కలాటకు వ్యతిరేకంగా 2019–24 మధ్య రైతులు చేసిన ఉద్యమాన్ని చరిత్ర మరిచిపోదు.

# తెలంగాణ రాష్ట్ర మాజీ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్‌పర్సన్ రాగం సుజాత యాదవ్ కన్నుమూత




**శేరిలింగంపల్లి ప్రతినిధి, ఆగస్టు 13 (వన్ నేషన్):** ఆమె కేవలం ఒక నాయకురాలు మాత్రమే కాదు... బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిన తల్లి. మహిళల ఆత్మగౌరవం కోసం పోరాడిన శక్తి. ప్రతి కార్యకర్తకు స్ఫూర్తినిచ్చిన నాయకురాలు. అంతిమ సందర్శన వివరాలు: తేదీ: శుక్రవారం సమయం: ఉదయం 07:00 గంటల నుండి 11:30 వరకు. స్థలం: వర్టెక్స్ కింగ్‌స్టన్ పార్క్, స్వగృహం. అనంతరం అంత్యక్రియల కార్యక్రమాలు జరుగును. కావున అభిమానులు, కార్యకర్తలు, నాయకులు సకాలంలో పాల్గొని అమ్మ కి తుది వీడ్కోలు పలకగలరని కోరుతున్నాము. ఆమె చూపిన బాటలో నడుస్తూ, ఆమె కలను నిజం చేస్తామని ప్రమాణం చేస్తున్నాం. అమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ...

ఓం శాంతి

Printed, Published and Owned by K.YOUVARAJ Published at H.No.16-1-427/1, MARUTHI NILAYAM, SAIDABAD, HYDERABAD-59. Printed at ALLAZ PRINTING PRESS H.No. 22-8-147, CHATTA BAZAR, HYDERABAD- 500002, Editor: K.YOUVARAJ, RNI No. APTEL/2010/33523, E-mail: onenation014@gmail.com.